**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి
సరైన నిద్ర ఉండదు.
అహంకారంతో బతికేవారికి
సరైన మిత్రులుండరు.
అనుమానంతో బతికేవారికి
సరైన జీవితమే ఉండదు.

# DD9 వార్త

తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 179 ఆదివారం, 15, ఫిబ్రవరి 2026, పేజీలు - 06 వెల : 3/-

### బీజేపీ చేతికి కరీంనగర్

# కార్పొరేషన్

**కరీంనగర్:** కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ చేతికి వెళ్తుందా లేదా కాంగ్రెస్‌కా? అనే విషయానికి దాదాపు తెరపడింది. కార్పొరే షన్‌లో గెలిచిన ఇద్దరు స్వతంత్ర కార్పొరేటర్లు బీజేపీ గూటికి చేరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వారికి కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఇది వరకే మరో ఇద్దరు కార్పొరేటర్లు బీజేపీలో చేరగా.. తాజాగా మరో ఇద్దరు కమలం పార్టీకే జై కొట్టారు. దీంతో కార్పొరేషన్‌లో బీజేపీ బలం 34కు చేరింది. మట్టుత్తం 66 డివిజన్లలో ఎన్నికలు జరగ్గా.. బీజేపీ 30 స్థానాల్లో విజయ ఢంకా మోగించింది. తాజాగా మరో నలుగురు చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. దీంతో దాదాపు బీజేపీకే కరీంనగర్ కార్పొరేషన్ వెళ్లనుంది.





**తెలంగాణలో మారుతున్న సమీకరణాలు**

**కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు**

**మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష**

**ఆయారామ్ గయారామ్‌ల హడావిడి**

**సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు**

### హంగ్ మున్సిపాలిటీలపై

# కాంగ్రెస్ నజర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. మిగతా2లో...

### ఉన్నంతలో మెరుగైన బడ్జెట్

# అందించాం

**● ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ ● అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ ● బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు**



**అమరావతి,ఫిబ్రవరి 14 :** ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు (తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ మిగతా2లో...

### దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో


# పడేస్తుంది

**ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!**

**అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు**

**ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు మిగతా2లో...



### అమెరికా ఒప్పందంతో

# రైతులకు తీవ్ర నష్టం

**● వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు ● ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ ● కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు మిగతా2లో...

### ఎక్స్ అఫీషియో సభ్యులకు

# ఓటు హక్కు




### - రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. మిగతా2లో...

### కరీంనగర్ మేయర్ పీఠం

# బిజెపిదే

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం**

**ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం మిగతా2లో...



### మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

**ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే**

**అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం**

**మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. మిగతా2లో...

### రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు

# కేబినేట్ ఆమోదం

**● అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం**

**● ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ. 1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్ -నుమాలిఘుర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ మిగతా2లో...

# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది.

ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

**(మొదటి పేజీ తరువాయి)**

చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించి ందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

## గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

## 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు.దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- త్రిమ్బక్ -- పాల్ఘర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ



ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది.రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం

**(మొదటి పేజీ తరువాయి)**

ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి)**

వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్ఘర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

**(మొదటి పేజీ తరువాయి)**

బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా అని నిలదీశారు.

వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

**(మొదటి పేజీ తరువాయి)**

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశిం చిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మిన హాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ÷ార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలను కుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

**(మొదటి పేజీ తరువాయి)**

కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

**● ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఎఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం
ఫిబ్రవరి 15 2026



# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

**-ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్**

**-17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు**



హైదరాబాద్,ఫిబ్రవరి14(డిడి9వార్త న్యూస్):- కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు,జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తునా ్నరనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ
రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయా ణిం చేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు మహాశివరాత్రి భక్తి శ్రేడ్డలతో శివా స్మరణ

ఆదిలాబాద్ జిల్లా బోథ్ : ( డిడి 9 వార్త ) :శివరాత్రి వేడుకలు కిశివభక్త మార్కండేయఆలయంముస్తాబు శివనామస్మరణతో మార్మోగనున్న ఆలయాలు భక్తుల జాగరణకు ఏర్పాట్లు.పంచాక్షరీ మంత్రంతో మార్మోగే పర్వదినం ప్రతి ఇల్లూ శుద్ధిగా కనిపించే పవిత్రమైన రోజు.. ప్రతి హృదీ లయకారుడి నామాన్ని జపించే దివ్యమైన రోజు దీక్షగా ఉపవాసం చేపట్టి భక్తిభావాన్ని చాటే పండుగ లింగోద్భవన ఘట్టాన్ని కనులారా వీక్షిస్తూ తన్మయత్వం పొందే అద్భుతమైన వేడుక నియమ నిష్టతో పూజలు చేసి ఆ బోలాశంకరుడి కటాక్షాన్ని పొందాలని భావించే భక్తలోకం ఒళ్లన్నీ కళ్లు చేసుకొని ఎదురుచూస్తున్న ముక్కంటి ఉద్భవించిన ఉత్సవం అదే మహాశివరాత్రి పర్వదినం! మహాశివరాత్రి వేడుకకు . శైవాలయాలుముస్తాబయ్యాయి. నేడు (శనివారం) మహాశివరాత్రి పర్వదినం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశాయి బోథ్ పట్టణ కేంద్రం లోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం లో శివరాత్రి ఉత్సవాలు కి ముస్తాబు అయింది శివరాత్రి రోజున శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం లో జరిగే శివ పార్వతుల కళ్యాణం మరియు అభిషేకం జరుగును. మరియు ఆలయం లో భజన కార్యక్రమం చేశారు అలాగే ఆదివారం రోజున ఉదయం అభిషేకం మరియు శివ పార్వతుల కళ్యాణ మరియు రాత్రి జాగరణ కార్యక్రమ0 ఉంటుంది. అని అలాగే అర్ధరాత్రి 12







తరవాత లింగోద్భవం ఉంటుంది అలాగే సోమవారం రోజున ఉదయం 9 గంటల అన్నప్రసాద వితరణ ఉంటుంది. అని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరు అవ్వగలరు.

# కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆడే గజేందర్

- గ్రామ సమస్యలపై గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం



బజార్ హత్నూర్, ఫిబ్రవరి, 14(డిడి9వార్త న్యూస్):-గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది - బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.బజార్ హత్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకుఆయన శనివారం రోజు గ్రామాన్ని సందర్శించారు.గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న పలు సమస్యలను







సమావేశంలో ఆడే గజేందర్ కు చెప్పుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, "మీ సమస్యలు పూర్తిగా విన్నాను. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రాథమిక అవసరాలను నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది" అని అన్నారు.గ్రామంలోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గిర్నూర్ సర్పంచ్ ప్రియాంక భీమేష్, బజార్ హత్నూర్ మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు జెల్కే పాండురంగ్,నాయకులు, మోర్కండి సర్పంచ్ తొడసం నాందేవ్, కాండ్లి సర్పంచ్ అనిత రాంకిషన్ నాయక్,కళ్ళెంవిఠల్,సూర్యవంశీ పాండురంగ్, పడ్వాల్ రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండిసద్దాం,సయ్యద్ సల్మాన్,యువజన మండల అధ్యక్షుడు కానిందేదినేష్,గవ్వల దేవేందర్,గొల్ల నాగు రమేష్,కీర్తి రమణ,తాంఢ్ర రమణ,సందీప్, బాల రవి, కుప్పే గణేష్ మారుతి,కిరప్ప విఠల్, దనగరి పండరి, తదితరులు ఉన్నారు.

## విధి కుక్కదాడిలో 5 ఏళ్ల బాలికకు తీవ్ర గాయాలు



డిడి9 వార్త గుడిహత్నూర్, ఫిబ్రవరి 14:మండలంలోని తోషం తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జాదవ్ రతన్ సింగ్ (పోస్ట్‌మాన్) కూతురు బిట్టా (5)పై కుక్క దాడి చేయడంతో బాలిక తీవ్రంగా గాయపడింది.శుక్రవారం మధ్యాహ్నం ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో వీధిలో సంచరిస్తున్న ఒక కుక్క అకస్మాత్తుగా దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. బాలిక అరుపులు విన్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే స్పందించి కుక్కను తరిమికొట్టి బాలికను రక్షించారు.తీవ్ర గాయాలైన బాలికను తక్షణమే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. వీధి కుక్కల సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కనుల పండుగగా అఖండ హరినామ సప్తహం



పోతంగల్, ఫిబ్రవరి 14 (డీడీ9 వార్త): నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని హంగర్గ బీసీ కాలనీ గుట్ట హనుమాన్ దేవాలయం వద్ద అఖండ హరినామ సప్తహం కనుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఎనిమిది రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమానికి శుక్రవారం రాత్రి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య మహారాజ్ విచ్చేశారు.ఈ సందర్భంగా భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారి పండుగ వాతావరణం నెలకొంది. చైతన్య మహారాజ్ భజనలు, కీర్తనలతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి భక్తి మార్గంలో నడవాలని సూచించారు.అనంతరం భక్తులు చైతన్య మహారాజ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయ్ భాస్కర్, కంచం గంగాధర్, పుట్టి శంకర్, విఠల్ పటేల్, పుట్టి అశోక్, శివరాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఇతర గ్రామాలతో స్నేహభావం బలపడుతుంది:ఆడే. గజేందర్

- సుంకిడి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఆడే.గజేందర్







సుంకిడి 14 ఫిబ్రవరి (డిడి9వార్త న్యూస్ ): శనివారం సిరికొండ మండలంలోని సుంకిడి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయం దగ్గర వాలీబాల్ టోర్నమెంట్ ను బోత్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే. గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ సుంకిడి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యువతలో ఉత్సాహాన్ని పెంచే విధంగా వాలీ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, క్రీడలతో పాటు చదువులోనూ ఉద్యోగంలోనూ యువత ముందు ఉండాలని, క్రీడల వల్ల మానసిక ఉత్సహం కలుగుతుందని, ఆటలో గెలుపు ఓటమిలో సహజమని అందరూ ఆధ్యాత్మికంగా ఎదగాలని యువతను గూర్చి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ తో పాటు సుంకిడి గ్రామ పంచాయితీ సర్పంచ్ రాథో డ్. గణపతి,ఉప-సర్పంచ్ రైసిడం. భీంరావు,సిరికొండ సర్పంచ్ బొడ్డు. దత్త్రాత్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్.ఇమామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బగునూరే. మాధవ్ పటే ల్, షేక్. ఇమామ్,మాజీ జడ్పీటీసీ రఘురాం ,కంచం. లక్ష్మణ్,తొడసం.భూపతి,వసంత్,గోపి ప టే ల్, శ్రీలత మరియు సుంకిడి గ్రామ ప్రజలు మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడికేశ్ లింగమయ్య ఆలయం వద్ద ఆదియోగి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం



పోతంగల్, ఫిబ్రవరి 14 (డీడీ9 వార్త): నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కేంద్రంలోని లింగాపూర్ గ్రామంలో అడికేశ్ లింగమయ్య ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదియోగి విగ్రహాన్ని మహాశివరాత్రి ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ ముమ్మలనేని రాజశేఖర్ చేతుల మీదుగా పాలాభిషేకంతో ఆవిష్కరించనున్నారు.అలాగే సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ దాత, కమిటీ చైర్మన్ శ్రీ ముమ్మలనేని రాజశేఖర్, శ్రీమతి ముమ్మలనేని పద్మశ్రీ వీణ గారు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న బోధన్‌లో భారీ శోభాయాత్ర



**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న బోధన్ పట్టణంలో నిర్వహించనున్న భారీ శోభాయాత్ర కరపత్రాలను శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నగర కార్యవాహ దులిశెట్టి అనిల్ కుమార్ ఆవిష్కరించారు. హిందూ వాహిని బోధన్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని ప్రాంత ప్రశిక్షణ టోలీ సభ్యులు బండి శ్రవణ్ మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ తన చివరి శ్వాస వరకు హిందూ ధర్మ పరిరక్షణ కోసం పోరాడారని కొనియాడారు. అటువంటి మహనీయుని జయంతిని పురస్కరించుకుని నిర్వహించే శోభాయాత్రలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బోధన్ పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు తరలివచ్చి హిందూ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు పులి సాయిలు, సుంకు శేఖర్, సురేష్ పటేల్, నగర సహ సంయోజకులు శ్రవణ్, విజయ్ సింగ్, నాయకులు గుంత శేఖర్, పాలకుర్తి లక్ష్మణ్, కేశవ్ మహేష్, ఇందురు చరణ్, ఒడ్డేన్న, కార్యకర్తలు నాగనాథ్, ఏశల రాజు, సలిగింజ రాజు, మాధవ్, వంకాయల రాము, ద్యాకం గంగాధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ 10వ వార్డులో కాంగ్రెస్ జయకేతనం

**– 114 ఓట్ల మెజార్టీతో జేజే లత నర్సయ్య విజయం**



**నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** భీమ్‌గల్ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని జేజే లత నర్సయ్య ఘన విజయం సాధించారు. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రారంభం నుంచే ఆమె తన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి 114 ఓట్ల మెజార్టీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. విజయం అనంతరం జేజే లత నర్సయ్య మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన వార్డు ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డులోని డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ఫలితం వెలువడగానే కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సవాన్ని జరుపుకున్నారు.

## పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నూతన కౌన్సిలర్లు



**నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శుక్రవారం హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ల సమక్షంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు పీసీసీ అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో గెలిపించిన భీంగల్ పట్టణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో నెరవేరుస్తాం. పట్టణ అభివృద్ధికి నూతన కౌన్సిలర్లు అంకితభావంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంటి లత, ఆరెపల్లి శ్రీజ, పర్శ కుశలత, తోట సతీష్, బోదిరే నాగమణి, అంజుమ్ అలీ, సందీప్, సంగ్యా నాయక్ ఉన్నారు. వీరితో పాటు భీంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు.

## భీమ్‌గల్ 5వ వార్డులో బిఆర్ఎస్ విజయభేరి



**నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** భీమ్‌గల్ మున్సిపాలిటీ 5వ వార్డు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థిని బోదిరే లావణ్య నరసయ్య ఘన విజయం సాధించారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఆమె తన సమీప ప్రత్యర్థిపై స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించి వార్డును కైవసం చేసుకున్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ అభ్యర్థిని మొదటి నుండే ఆధిక్యంలో కొనసాగారు. దీంతో బిఆర్ఎస్ అభ్యర్థి లావణ్య 185 ఓట్ల భారీ మెజార్టీతో ప్రత్యర్థులపై గెలుపొందారు. విజయం ఖాయం కావడంతో మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ శ్రేణులు పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. కార్యకర్తలు బాణసంచా కాల్చి, గులాబీ రంగు చల్లుకుంటూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేత బోదిరే లావణ్య మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ఓటర్లకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులోని సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యతని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు.

## పుల్వామా అమరులకు నివాళులు అర్పించిన ఆదివాసి యూత్



**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 24(డిడి9వార్త న్యూస్):–**ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని చింతల సంఘ్వి గ్రామ ఆదివాసీ యూత్ సభ్యులుశనివారం రోజు సాయంత్రం అవూరిలో"“జాతి గౌరవం కోసం ప్రాణాలు అర్పించిన పుల్వామా వీరులకు వినమ్ర నివాళులు.” అర్పిశీచారు. ఆదివాసీ యూత్ క్లబ్ చింతలసాంగ్వి సభ్యులుమాట్లాడుతూ వారి త్యాగం మరువలేనిదని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. అంతకు ముందు దీపాలు వేలిగించారు.

## డ్రగ్స్‌తో బతుకు ఛిద్రం.. యువత జాగ్రత్త : సీపీ పి.సాయి చైతన్య







**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మాదకద్రవ్యాల మహమ్మారి వ్యక్తిగత జీవితాలనే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని అగాధంలోకి నెట్టేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు. నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని రమాకాంత్ ఫంక్షన్ హాల్‌లో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. యువతలో డ్రగ్స్ అలవాటుపై సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. చాలామంది సరదా కోసమో లేదా స్నేహితుల ఒత్తిడితోనో వీటిని అలవాటు చేసుకుంటారు. కానీ అది క్రమంగా వ్యసనంగా మారి చదువును, కెరీర్‌ను, భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. మాదకద్రవ్యాల ప్రభావంతో యువత అసాంఘిక కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉంటూ వారికి సరైన దిశానిర్దేశం చేయాలని తెలిపారు. డ్రగ్స్ వాడటం, సరఫరా చేయడం లేదా సహకరించడం చట్టరీత్యా నేరం. వీటిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద సమాచారం ఉన్నా, ఎవరికైనా సహాయం కావాలన్నా టోల్ ఫ్రీ నంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. ఈ సదస్సులో కేవలం డ్రగ్స్ మాత్రమే కాకుండా.. ఆన్‌లైన్ మోసాలు, మహిళల భద్రత తదితర అంశాలపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కవితా రెడ్డి, కోశాధికారి కేతం సంతోష్, సంయుక్త కార్యదర్శులు దుష్యంత్, డాక్టర్ శిరీష్, హితిన్ భీమాని, డాక్టర్ ఉషారాణి, కార్యవర్గ సభ్యులు కిషోర్, సాంబిరెడ్డిలతో పాటు బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, కృష్ణ, ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది, సుమారు 1500 మందికి పైగా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నీచ రాజకీయాలకు తెరలేపింది: ఎంపీ అర్వింద్

**– నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీజేపీకి పట్టం కట్టిన ప్రజలకు ధన్యవాదాలు**



**నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల అనంతరం నగర రాజకీయాలు వేడెక్కాయి. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లక్ష్యంగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. నగరంలోని 28 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులను గెలిపించి, పార్టీపై నమ్మకం ఉంచిన ఓటర్లందరికీ అర్వింద్ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల కష్టం, ప్రజల ఆశీర్వాదం వల్లే ఈ భారీ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. మేము ప్రజల పక్షాన నిలబడి, ప్రతిపక్ష పాత్రలో ఉండి నగరాభివృద్ధికి పోరాడుతామని స్పష్టం చేశారు.
ఎన్నికల ఫలితాలు రాగానే కాంగ్రెస్ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టుకుందని అర్వింద్ ధ్వజమెత్తారు. ఎంఐఎంతో కాంగ్రెస్ అపవిత్ర పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని పీసీసీ చీఫ్ తీరు దారుణంగా ఉందని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కార్పొరేటర్లను రాత్రికి రాత్రే ప్రలోభపెట్టి ఎత్తుకెళ్లడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. సదరు కార్పొరేటర్ల ఇళ్ల వద్ద ఏసీపీ, ఎస్సైల బందోబస్తు ఉంచడం చూస్తుంటే.. పోలీసు శాఖ అధికార పార్టీకి ఏజెంట్‌లా పనిచేస్తోందని ఆరోపించారు. నాపై కేసులు పెట్టినా వెనకడుగు వేయను కౌంటింగ్ కేంద్రం వద్ద బీజేపీ అభ్యర్థులను అన్యాయంగా బయటకు పంపడాన్ని ప్రశ్నించినందుకు తనపై కేసులు పెట్టించారని, ఇలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని అర్వింద్ తేల్చి చెప్పారు. నిజామాబాద్ హిందూ సమాజం మరోసారి తన సత్తా ఏంటో చూపిందని, ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానంతో ఆదర్శంగా నిలిచిన రాజమ్మ

**– సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేత వి. ప్రభాకర్**

**– పోచారంలో బి. మల్లేష్ మాతృమూర్తి సంతాప సభ**



**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సమాజ మార్పు కోసం పోరాడే నాయకుడిని అందించడమే కాకుండా, మరణానంతరం తన అవయవాలను దానం చేసి బండారి రాజమ్మ సమాజానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని సీపీఐ (ఎం–ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్ అన్నారు. ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో శనివారం పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాతృమూర్తి బండారి రాజమ్మ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... తన కుమారుడు మల్లేష్ పార్టీలో పూర్తిస్థాయి కార్యకర్తగా పనిచేస్తున్నప్పుడు రాజమ్మ ఎన్నడూ అభ్యంతరాలు తెలపకుండా అన్ని ఆటంకాలను ఎదుర్కొని అండగా నిలిచారని కొనియాడారు. ఆమె ప్రోత్సాహం వల్లే మల్లేష్ ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. రాజమ్మ తన మరణానంతరం తన రెండు కళ్లను దానం చేసి ఇతరులకు చూపునిచ్చారని, అలాగే తన పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించడం ద్వారా వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడ్డారని వక్తలు పేర్కొన్నారు. జీవించినంత కాలం శ్రమజీవిగా ఉండి, మరణం తర్వాత కూడా సమాజానికి మేలు చేసిన ఆమె జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సంతాప సభకు బోధన్ డివిజన్ నాయకులు కే.గంగాధర్, గ్రామ కమిటీ నాయకుడు నిజామాబాద్ అర్బన్ జిల్లా డివిజన్ కమిటీ సెక్రటరీ కాశ రవి, ప్రగతిశీల మహిళా సంఘం (గాఐ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.వెంకటి, వి.గోదావరి, రాజమ్మ కుమారుడు ఉ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు బి. దేవరాం, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ నేరడి తిరుపతి, రాజమ్మ చిన్న కుమారుడు గైని సాయిలు వీరితో పాటు సీనియర్ జర్నలిస్టు చిట్టి, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గణేష్, జిల్లా నాయకులు రమేష్ తదితరులు పాల్గొని రాజమ్మకు ఘన నివాళులర్పించారు.

## డీడీ9 వార్త కథనానికి స్పందన.. భగీరథ లీకేజీకి మోక్షం



**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా వృథాగా పోతున్న మిషన్ భగీరథ జలాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ నెల 11వ తేదీన డీడీ9 వార్త దినపత్రికలో సాలూర మండలంలో వృథాగా భగీరథ జలాలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై అధికారులు సానుకూలంగా స్పందించారు. జాతీయ రహదారిపై పైప్‌లైన్ లీకేజీ కారణంగా వేలాది గ్యాలన్ల రక్షిత మంచినీరు రోడ్లపాలవుతున్న వైనాన్ని పత్రిక ఎత్తిచూపడంతో యంత్రాంగం కదిలింది. శుక్రవారం నుంచే సంబంధిత శాఖాధికారులు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాతీయ రహదారిపై లీకేజీ ఉన్న ప్రాంతంలో జేసీబీ సహాయంతో తవ్వకాలు జరిపి, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన పత్రికా యాజమాన్యానికి, తక్షణమే స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మరమ్మతుల కారణంగా రహదారిపై వాహనాల రాకపోకలకు స్వల్ప అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## పుల్వామా అమరవీరులకు ఘన నివాళి

**– దేగామ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ**




**బజార్ హత్నూర్, ఫిబ్రవరి 14(డిడి9వార్త న్యూస్):–**బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన భారత సైనికులకు శనివారం రోజు సాయంత్రం ఘన నివాళులు అర్పిస్తూ గ్రామస్తులు, యువసేన యూత్ సభ్యులు పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గ్రామయువకులు,పెద్దలు, విద్యార్థులు ఐక్యంగా చేరి అమరవీరుల చిత్రపటాల ముందు దీపాలు వెలిగించి మౌనంగా శ్రద్ధాంజలిఘటించారు.గ్రామ ప్రధాన వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తి నినాదాలు చేశారు. “అమరవీరులకుజోహార్లు”, “దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకువందనం”అంటూయువత భావోద్వేగంతో స్పందించారు. దేశ సార్వభౌమత్వం,భద్రత కోసంప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగాన్ని ఎప్పటికీ మరువవమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, యువసేన యూత్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# విద్యా వికాస్‌లో వార్షికోత్సవ సంబరాలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 14 ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కళాశాల 31వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానవ కోటేశ్వరరావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వందేమాతర గీతం, జాతీయ గీతాలాపనతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. బోధన్ పట్టణం అనేక విద్యాసంస్థల నిలయమని, ఇక్కడ లభిస్తున్న నాణ్యమైన విద్యతో విద్యార్థులు ప్రపంచ స్థాయిలో రాణిస్తున్నారని కొనియాడారు. విలువలతో కూడిన విద్యను అందించడం వల్లే ఇక్కడి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఐపీఈ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జానపద, సినీ గీతాలకు విద్యార్థులు వేసిన స్టెప్పులు అలరించాయి. ఈ సందర్భంగా అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫౌండర్ బసవేశ్వర రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్, పట్టణ అధ్యక్షుడు హరికృష్ణ, ప్రముఖులు కృష్ణమోహన్, విజయ్, సురేష్, జయప్రకాష్, రాజు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# మున్సిపల్ జోష్ రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది.(శనివారం) సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.




# కుక్కపిల్లను దత్తత తీసుకున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ మంత్రి సీతక్క.. ఓ కుక్కను దత్తత తీసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో శనివారం డాగ్ అడాప్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఓ కుక్కను దత్తత తీసుకున్నారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ రేణూకా చౌదరి చేతుల మీదుగా ఇండియన్ బ్రీడ్‌కు చెందిన ఓ కుక్క పిల్లను మంత్రి సీతక్క దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు కుక్క పిల్లలను దత్తత తీసుకున్నారు. మంత్రు లు కొండా సురేఖ, సీతక్క, ఎంపీ రేణుకా చౌదరి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సీతక్క.. కార్యక్రమాన్ని నిర్వహించిన జీహెచ్ఎంసీ అధికారులను అభినందించారు. నగరం నడిబొడ్డున ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడం ద్వారా.. వాటికి జీవించే హక్కు కల్పించ టంతో పాటుగా సమాజంలో మానవత్వాన్ని పెంపొందించవచ్చని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచంలో ప్రతి ప్రాణికి జీవించే హక్కు ఉందని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అహింసా సిద్ధాంతాన్నే ఎల్లప్పుడూ అనుసరిస్తూ వస్తోందని.. అహింసా యుత పద్ధతులలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. విశ్వాసానికి, నమ్మకానికి కుక్క మారుపేరు అని.. ఇంట్లో ఒక కుక్క ఉంటే సురక్షితంగా, భద్రతా ఉన్నామనే భావన ఉంటుందన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి సీతక్క తెలిపారు.మంత్రి సీతక్క వార్నింగ్.మరోవైపు తెలంగాణలో ఇటీవలి కాలంలో కుక్కలను చంపేసిన ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటనలపై మంత్రి సీతక్క స్పందించారు. కొన్నిచోట్ల కొంతమంది సర్పంచులు కుక్కలను చంపివేయించిన ఘటనలు ప్రస్తావిస్తూ.. అలాంటి చర్యలను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. అలాంటి చర్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ తప్పులను ప్రభుత్వానికి ఆపాదించడం సరైంది కాదని అన్నారు. వీధి కుక్కలను చంపకూడదని, నియంత్రణ చర్యలు పాటించి.. మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.గతంలో గ్రామాల్లో ప్రతి ఇంట్లోనూ ఒక కుక్క ఉండేదని.. పది మందితో సమానంగా కాపలా కాసేదని సీతక్క గుర్తుచేశారు. అందరూ స్వదేశీ కుక్కలను దత్తత తీసుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మానవత్వ విలువలు తగ్గిపోయి మానవ సంబంధాలు దెబ్బతింటున్న నేటి పరిస్థితులలో.. కుక్క మాత్రం ఎల్లప్పుడూ తన యజమాని పట్ల


# నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్ల ఖర్చు ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి

**నిజామాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు ఆ ఎన్నికలను ప్రతిష్ఠా త్మకంగా తీసుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. కొందరు అభ్యర్థులు లక్షలు, కోట్లు ఖర్చు పెట్టినా.. విజయం సాధించలే కపోయారు. నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు వెచ్చించిన నిజామాబాద్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి కాటిపల్లి శమంతకు స్థానిక ఓటర్లు షాకి చ్చారు. 19వ డివిజన్ నుంచి బరిలోకి దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేషన్ సమయంలో ఆమె మున్సిపాలిటీకి పన్ను బకాయి ఉండటంతో రూ. 8 కోట్లు పన్ను చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ముందుగానే మేయర్ అభ్యర్థిగా ప్రకటిం చటంతో గెలుపు కోసం ఏమాత్రం వెనకాడలేదని సమాచారం. డివిజన్‌లోనూ ఓటుకు డబ్బులిచ్చినా ఓటర్లు కనికరం చూపలేదు. మట్నత్తంగా ఆమె 20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది.కాగా, నిజామాబాద్ కార్పొరేషన్‌లో మట్నత్తం 60 డివిజన్లు ఉండగా.. బీజేపీ 28 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ ఒక్క చోట మాత్రమే విజయం సాధించాయి. ఏ పార్టీకి ఇక్కడ స్పష్టమైన ఆధిక్యత లభించలేదు. మేయర్ పీఠం దక్కాలంటే 31 స్థానాలు రావాలి. ఎంఐఎంతో కలిపి తమకు 31 స్థానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓట్లతో తామే ఇందూరు మేయర్ స్థానాన్ని దక్కించుకుంటామని బీజేపీ నేతలు అంటున్నారు. ఈ నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.ఇక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 66 చోట్ల స్పష్టమైన ఆధిక్యాన్ని ఆ పార్టీ సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. బీజేపీ ఒక్క మున్సిపాలిటీలోనూ సగానికంటే ఎక్కువ వార్డులు గెలుచుకోలేకపోయింది. వార్డుల పరంగా చూస్తే మొత్తం 2,581 వార్డుల్లో కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 716, బీజేపీ 261, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు, ఇతరులు కలిపి 257 చోట్ల విజయం సాధించారు. మట్నత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 కాంగ్రెస్ దక్కించుకోగా.. ఒకటి బీజేపీ, మరో మూడు చోట్ల హంగ్ ఏర్పడింది. హంగ్ ఉన్న చోట్ల కూడా కాంగ్రెస్ పార్టీకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



# పోలీస్ వేషం చూసి మోసపోకు అది నమ్మి మునిగిపోకు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయి. చాలా మంది ఈజీ మనీ కోసం సైబర్ నేరాల బాట పడుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులను టార్గెట్ చేసి అందిన కాడికి దోచుకుంటున్నారు. సైబర్ నేరాల్లోనూ రోజుకో కొత్త తరహా నేరాలు వెలుగులోకి వస్తున్నాయి. అందులోనూ ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు డిజిటల్ అరెస్ట్. మేం సీబీఐ, ఈడీ, ఇన్ కం ట్యాక్స్ నుంచి కాల్ చేస్తున్నా మని అమాయకలకు వీడియో కాల్స్ చేస్తున్నారు. మీ పేరుతో డ్రగ్స్ పార్శిల్ వచ్చిందని.. కేసు నుంచి తప్పించాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆందోళనకు గరవుతున్న చాలా మంది అడిగిన వెంటనే డబ్బులు పంపుతున్నారు. చాలా మంది చదువుకున్న వారు డిజిటల్ అరెస్టు కారణంగా కోట్లు నష్టపోయారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఓ వీడియో షేర్ చేశారు. ఓ వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటి..? మనల్ని సైబర్ కేటుగాళ్లు ఎలా మోసం చేస్తున్నారు.. ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశాలను వివరించారు. ఆ వీడియోను సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పోలీస్ వేషం చూసి మోసపోవద్దని.. వీడియో కాల్ నమ్మి మునిగిపోకూడదని హెచ్చరించారు. అసలు డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని చెప్పారు.' డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల గురించి ఈ వీడియోలో చాలా చక్కగా వివరించారు. నకిలీ పోలీసులుగా మారి.. వీడియో కాల్స్ ద్వారా ప్రజలను ఎలా భయపెడుతున్నారో పూసగుచ్చినట్లు చెప్పారు. దయచేసి గమనిం చండి... పోలీసులు ఎప్పుడూ వాట్సాప్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ జరపరు, డబ్బులు అడగరు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పదమే చట్టంలో లేదు. ఇలాంటి కాల్స్ వస్తే ఆందోళన చెందకండి. హైదరాబాద్ పోలీసులు చేపట్టిన 'జాగృత్ హైదరాబాద్ - సురక్షిత్ హైదరాబాద్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ వీడియోను షేర్ చేసి, మీ వారికి కూడా అవగాహన కల్పించండి.' అని సజ్జనార్ వెల్లడించారు.



# మున్సిపల్ జోష్ రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. (శనివారం) సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది

# దెబ్బతీసిన రెబెల్స్ - బరిలోకి దిగి సత్తా చాటిన స్వతంత్ర అభ్యర్థులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో పలు చోట్ల రెబెల్స్ సత్తా చాటారు. తమకు వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సీటు కావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ప్రధాన పార్టీలు ససేమిరా అనడంతో వారు తమ బాధ్యతలను వదులుకుని స్వతం త్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలా పోటీ చేసిన అభ్యర్థులుగా బరిలోకి దిగారు. కొన్నిచోట్ల బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. జగిత్యాలలో మొత్తం 9 మంది కాంగ్రెస్ రెబెల్స్ విజయం పతాకం ఎగురవేశారు. వారందరు ఎవరా అని ఆరాతీయగా మంత్రి జీవన్‌రెడ్డి అనుచరులే కావడం గమనార్హం. అక్కడ బీజేపీ రెబెల్స్ మరో ముగ్గురు విజయఢంకా మోగించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 6 మంది, కోదాడలో ముగ్గురు, హుజూరాబాద్‌లో ఇద్దరు, కామారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ రెబెల్స్ సత్తా చాటారు.నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 10వ వార్డులో బీఆర్ఎస్ రెబెల్ అభ్యర్థి పోటీ చేశారు. కానీ ఓట్లు చీలి కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఎజాస్, బీఆర్ఎస్ అభ్యర్థిపై కేవలం ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. దాంతో బీఆర్ఎస నేతలు తలపట్టుకుంటున్నారు.కరీంనగర్ కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ రెబెల్ కారణంగా అక్కడ ఆ పార్టీ ఓటమికి గురయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రయ్యకు 938 ఓట్లు రెబెల్ అభ్యర్థి దాసరి సాగర్‌కు 1,535 వచ్చాయి. దాంతో అక్కడ 1,703 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ విజేతగా నిలిచారు.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో 114 వార్డుల్లో కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థుల కారణంగా రెండు చోట్ల ఓడిపోయింది. ఒకటో వార్డులో కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కాంతయ్యపై బీజేపీ అభ్యర్థి సిద్దార్థ గెలిచాడు. 14 వార్డులో ఇద్దరు కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు 290 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి అడ్డగూరి రమేశ్‌కు 111 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థికి 411 ఓట్లు దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థులు వేర్వేరుగా పోటీ చేయడంతో ఓటర్లు సైతం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని కాంగ్రెస్ నేతలు విశ్లేషిస్తున్నారు.జనగామ మున్సిపాలిటీ లో 2 స్థానాలు, మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఐదు చోట్ల రెబెల్స్ కారణంగా కాంగ్రెస్ నష్టపోయింది.



కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీలోని 16వ వార్డులో రెబెల్ అభ్యర్థి కారణంగా కాంగ్రెస్ ఒక వార్డును కోల్పోయింది. అక్కడ పురపాలికలోని కాంగ్రెస్ అభ్యర్థికి 250 ఓట్లు దక్కగా రెబెల్‌కు 222 ఓట్లు లభించాయి. ఫలితంగా బీఆర్ఎస్ అభ్యర్థి గజ్జల మహేశ్ కేవలం 13 ఓట్ల తేడాతో గెలిచారు. 17వ వార్డులో కాంగ్రెస్ తరఫున ఇద్దరు తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో నిలిచారు. దాసరి స్వరూపకు 174 ఓట్లు, దాసరి గంగా జమునకు 80 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థిని షబానా షర్వీన్?కు 232 ఓట్లు వచ్చాయి. ఫలితంగా ఆమెపై ఇండిపెండెంట్ అభ్యర్థిని ఫర్హానాజ్ 23 ఓట్లతో సత్తా చాటింది.ఇల్లెందు మున్సిపాలిటీలో 24 వార్డులో దాదాపు 19 స్థానాలు కాంగ్రెస్ బరిలో నిలిచింది. 3 వార్డుల్లో బీఆర్ఎస్, రెండు చోట్ల ఇద్దరు స్వతంత్రులు సత్తా చాటారు. అయితే ఇక్కడ స్వతంత్రుల్లో ఒకరు కాంగ్రెస్‌రెబెల్. మొత్తం మీద ఇక్కడ అధికార పార్టీకి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరటం, అభ్యర్థుల ఎంపికలో లోటుపాట్ల కారణంగా బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంది.మొత్తం మీద రెబల్స్ ఎఫెక్ట్ అన్ని పార్టీల మీద కనిపించింది. అధికార పార్టీనే కాకుండా అటు విపక్షమైన బీఆర్ఎస్, బీజేపీలకు అసంతృప్తుల సెగ గట్టిగానే తగిలింది. పార్టీ జెండాలు మోసిన తమకు టికెట్ ఇవ్వకుంటే గెలుపోటములను ఎలా ప్రభావితం చేస్తామో రెబల్స్ అన్ని పార్టీలకు రుచి చూపించారు.

# ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం వారం రోజులు గడిచినప్పటికీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** హైదరాబాద్‌లోని బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్ గ్రామంలో సదరు హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.




# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం

**కుభీర్ :** ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారిణి సారిక రావు ) హెచ్చరించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని శ్రీరామ ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం ఆమె సందర్శించారు.నాలుగు రోజుల క్రితమే ఈ దుకాణ లైసెన్స్ రద్దుకు జిల్లా ఉన్నతాధి కారులకు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఈ దుకాణాన్ని తెరిచి ఉంచుతూ రూ. 266 రూపాయల యూరియా బస్తా రూ.360 నుండి రూ. 370 వరకు విక్రయిస్తున్నారని రైతులు ఫిర్యాదు చేయడంపై ఆమె మండిపడ్డారు. తాము ఎరువులను విక్రయించడం లేదని, రైతులు బుక్ చేసుకున్న యూరియా బస్తాలను ఇవ్వడం కోసమే దుకాణం తెరిచి ఉంచినట్లు డీలర్ తెలిపారు.ఈ సందర్భంగా వెంటనే దుకాణాన్ని వ్యవసాయ అధికారిని సారిక రావు మూసి వేయించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని రెండు ఫర్టిలైజర్ షాపులను ఆమె తనిఖీ చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఏవో సారిక రావు తో మాట్లాడుతూ ఫర్టిలైజర్ యాప్ వల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. కొద్దిరోజుల్లో సమస్య తీరిపోతుందని అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.



# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷–లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ - అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రూమర్స్‌పై చమత్కరించిన మృణాల్ ఠాకూర్



## ఏప్రిల్ 1న పెళ్లి నిజమే

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

# మెగాస్టార్ మూవీ.. అనస్వరకు లక్కీ ఛాన్స్!




వరుస ఫ్లాపులతో సతమతమైన మెగాస్టార్ చిరంజీవి ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. ఆయన కథానాయకుడిగా హిట్ మెషీన్ అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కిన ఫ్యామిలీ యాక్షన్ డ్రామా -మన శంకరవరప్రసాద్ గారు-. లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ జనవరి 12న సంక్రాంతి బరిలో నిలిచిన ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌ని సొంతం చేసుకుని ఫ్యామిలీ ఆడియన్స్ తో పాటు మెగా ఫ్యాన్స్‌ని సమ్మోహన పరిచింది.సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు పోటీపడినా వాటన్నింటినీ వెనక్కినెట్టి సంక్రాంతి విన్నర్‌గా నిలిచింది. చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని ఔరా అనిపించింది. ఫస్ట్ షో నుంచే మంచి టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.300 కోట్లు రాబట్టి ఈ స్థాయిలో ఈ ఏడాది ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి రీజనల్ మూవీగా నిలిచింది. అంతే కాకుండా మెగాస్టార్‌లో సరికొత్త ఉత్సాహాన్ని అందించింది.ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత మెగాస్టార్ నటించిన -విశ్వంభర- రిలీజ్‌కు రెడీ అవుతోంది. త్వరలోనే దీని రిలీజ్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించబోతున్నారు. ఈ సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో చిరు మరో క్రేజీ మాస్ మసాలా యాక్షన్ సినిమాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. డైరెక్టర్ బాబి కొల్లి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి ఓ భారీ యాక్షన్ డ్రామా చేయబోతున్నారు. దీన్ని దళపతి విజయ్‌తో -జన నాయగన్-, యష్‌తో -టాక్సిక్- మూవీలని నిర్మిస్తున్న కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయన నిర్మించబోతున్నారు.దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా రోజులుగా జరుగుతోంది. -జన నాయగన్- చుట్టూ సెన్సార్ ఇబ్బందులు తలెత్తడంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. ఇటీవల సెన్సార్ వివాదం ఫైనల్‌కు చేరడంతో నిర్మాత చిరు సినిమాపై దృష్టి పెట్టినట్టుగా తెలిసింది. ఈ మూవీని తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో పవర్ ఫుల్ స్టోరీగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఇందు కోసం చిరుకు కూతురుగా ఎవరైతే బాగుంటుందని ఇప్పటికే కొంత మంది యంగ్ క్రేజీ హీరోయిన్‌ల పేర్లను పరిశీలించిన టీమ్ ఫైనల్‌గా -రేఖా చిత్రం-, ఛాంపియన్, విత్ లవ్ చిత్రాల ఫేమ్ అనస్వర రాజన్‌ని ఫైనల్ చేసినట్లుగా ఇన్ సైడ్ టాక్.కథలో కూతురు పాత్రకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో ఆ క్యారెక్టర్‌లో బాగా పాపులర్ అయిన నటి అయితే బాగుంటుందని భావించిన మేకర్స్, డైరెక్టర్ బాబి చాలా జాగ్రత్తలు తీసుకుని భావోద్వేగాలకు ప్రాధాన్యత

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.




# ఫ్రీగా సినిమా చూస్తూ.. అదే సినిమాను చంపేస్తున్నారు

టాలీవుడ్ లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్ ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సినిమా కోసం ఎంతో మంది కష్టపడతారని... వాళ్ల కష్టాన్ని తక్కువ చేయొద్దని అన్నారు.

